నోటీస్ బోర్డు

ప్రభుత్వ ఉద్యోగాలు

ఎన్‌ఐటీటీటీఆర్, చండీగఢ్

పోస్టు: ప్రొఫెసర్
మొత్తం పోస్టుల సంఖ్య: 06
అర్హత: ఏఐసీటీఈ నిబంధనల ప్రకారం.
ఎంపిక: ఇంటర్వ్యూ ద్వారా.
దరఖాస్తు విధానం: ఆఫ్‌లైన్ **చివరి తేది:** 15.01.2018
వెబ్‌సైట్: *http://www.nitttrchd.ac.in/*

ఇండియన్ నేవీ

పోస్టు: చెఫ్, స్టీవార్డ్, హైజినిస్ట్
అర్హత: పదోతరగతి ఉత్తీర్ణత.
వయసు: 1997 అక్టోబరు 1 నుంచి 2001 సెప్టెంబరు 30 మధ్య జన్మించి ఉండాలి. నిర్దేశించిన శారీరక ప్రమాణాలు ఉండాలి.
ఎంపిక: రాతపరీక్ష, ఫిజికల్ ఫిట్‌నెస్ టెస్ట్, మెడికల్ పరీక్ష ద్వారా.
దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ ద్వారా.
చివరి తేది: 17.12.2017
వెబ్‌సైట్: *http://joinindiannavy.gov.in/*

ఫెలోషిప్స్

ఐండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్

కోర్సు: ఫెలో ప్రోగ్రామ్ ఇన్ మేనేజ్‌మెంట్
స్టైపెండ్: నెలకు రూ.30,000తో పాటు ఇతర గ్రాంట్లు.
కాల వ్యవధి: 4 - 5 సంవత్సరాలు.
అర్హత: బీఈ/ బీటెక్/ పీజీ ఉత్తీర్ణతతో పాటు క్యాట్/ జీమ్యాట్/ జీఆర్ఈ/ గేట్/ యూజీసీ జేఆర్ఎఫ్ అర్హత సాధించి ఉండాలి.
ఎంపిక: ఇంటర్వ్యూ ద్వారా.
దరఖాస్తు విధానం: ఆఫ్‌లైన్ **చివరి తేది:** 22.01.2018
వెబ్‌సైట్: *http://www.iimtrichy.ac.in/fpm*

ప్రవేశాలు

పీజీ డిప్లొమా ఇన్ బిజినెస్ అనలిటిక్స్

కోర్సు కాల వ్యవధి: 2 సంవత్సరాలు (2018 - 2020)
కోర్సు నిర్వహణ: ఐఐఎం కలకత్తా, ఐఐటీ ఖరగ్‌పూర్, ఐఎస్ఐ కలకత్తా సంయుక్తంగా
అర్హత: ప్రథమ శ్రేణిలో డిగ్రీ/ పీజీ ఉత్తీర్ణత. **ఎంపిక:** రాతపరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా.
రాతపరీక్ష తేది: 18.2.2018
దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ ద్వారా.
చివరి తేది: 06.01.2018
వెబ్‌సైట్: *https://iimcal.ac.in/programs/pgdba*

నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫ్యాషన్ టెక్నాలజీ

కోర్సులు: బ్యాచిలర్, మాస్టర్ ప్రోగ్రాములు
అర్హత: ఇంటర్/ డిప్లొమా/ బీఈ/ బీటెక్/ బ్యాచిలర్ ఇన్ ఫ్యాషన్ టెక్నాలజీ.
ఎంపిక: రాతపరీక్ష, గ్రూప్ డిస్కషన్, ఇంటర్వ్యూ ద్వారా
దరఖాస్తు విధానం: ఆన్‌లైన్
చివరి తేది: 29.12.2017
వెబ్‌సైట్: *http://www.nift.ac.in/*

పూర్తి వివరాలు, మరిన్ని నోటిఫికేషన్ల కోసం **www.eenadupratibha.net** చూడవచ్చు.

కామర్స్ రంగంలో...

ఎస్ఏపీ హానా హవా!

వ్యాపార, వాణిజ్య రంగాల్లోకి సాంకేతికత వేగంగా చొరబడుతోంది. అందుకు అనుగుణంగా చదువులూ, నైపుణ్యాల తీరుతెన్నులు మారుతున్నాయి. ఆధునిక టెక్నాలజీని అందిపుచ్చుకుంటేనే పోటీ ప్రపంచంలో మనుగడ. ఇటీవల వ్యాపారరంగ సాఫ్ట్‌వేర్లలో SAP తీసుకొచ్చిన పెనుమార్పు SAP S/4 HANA. ఆ కోర్సు సర్టిఫికేషన్ పరీక్ష వివరాలు...



ప్రపంచవ్యాప్తంగా ఎన్నో కంపెనీలు సంప్రదాయ *SAP ECC* నుంచి *SAP S/4 HANA* వైపు అడుగులు వేస్తున్నాయి. హానాలోని సరికొత్త టెక్నాలజీ అయిన ఇన్‌హౌజ్ మెమరీ వల్ల డేటా ప్రాసెసింగ్ వేగంగా జరుగుతుంది. వ్యాపార అవసరాలకు అనుగుణంగా త్వరగా నిర్ణయాలు తీసుకోవడానికి సాయపడుతుంది.

కామర్స్ రంగ నేపథ్యం ఉన్నవారికి సహజంగా ఆర్థిక లావాదేవీలు, వ్యవహారాలు సులువుగా అవగాహన అవుతాయి. అందుకని ప్రధానంగా కామర్స్ వృత్తివిద్యా కోర్సులయిన సీఏ, సీఎంఏ లేదా అకడమిక్ కోర్సులైన ఎంబీఏ, ఎంకామ్, బీకామ్ పూర్తిచేసినవారూ, విద్యార్థులూ హానా సర్టిఫికేషన్ చేయవచ్చు. ఎస్ఏపీ పాత వర్షన్ అయిన ఈసీసీలో ఎస్ఏపీ ఫైనాన్షియల్ కన్సల్టెంట్/ యూజర్‌గా పనిచేస్తున్నవారు కూడా ఈ సర్టిఫికేషన్ చేయవచ్చు.

ఎస్ఏపీ గత వెర్షన్ ఎస్ఏపీ ఈసీసీతో హానాను పోల్చిచూస్తే ప్రధాన మార్పులు ఫైనాన్షియల్ అకౌంటింగ్ మాడ్యూల్‌లో ఉన్నాయి. ఈ మార్పుల వల్ల ఎస్ఏపీ ఎస్/4 హానా ఫైనాన్షియల్ అకౌంటింగ్ సర్టిఫికేషన్ పరీక్ష పూర్తిచేసినవారు వారి కెరియర్లో మరో మెట్టు ఎక్కటానికి అవకాశం ఏర్పడుతోంది.

సర్టిఫికేషన్ స్థాయిలు ఎలా?

1) C-TS4FI-1610: అసోసియేట్ లెవల్ ఇన్ ఫైనాన్షియల్ అకౌంటింగ్ (కొత్తగా నేర్చుకునేవారికి).
2) C-TS4CO-16: అసోసియేట్ లెవల్ ఇన్ మేనేజ్‌మెంట్ అకౌంటింగ్ (CT-S4-F-I1610 పూర్తిచేసినవారికి).
3) P-S4FIN-1610: ప్రొఫెషనల్ లెవల్ (పైన రెండు కోర్సులూ పూర్తిచేసినవారికి మాత్రమే).

ఎస్ఏపీ ఎస్/4 హానా ప్రత్యేకతలు

హానా ఫైనాన్షియల్ ఎకౌంటింగ్‌లో ఎస్ఏపీ చాలా కొత్త కాన్సెప్టులు, ఫంక్షనాలిటీలను ప్రవేశపెట్టింది. వాటిలో ముఖ్యమైనవి- ● యూనివర్సల్ లెడ్జర్ ● న్యూ ఎసెట్ అకౌంటింగ్ ● క్యాష్ మేనేజ్‌మెంట్ ● ఎఫిషియెంట్ రిపోర్టింగ్ ● ఫైనాన్షియల్ రిపోర్టింగ్ ● యాక్సిలరేటెడ్ ఫైనాన్షియల్ క్లోజింగ్ ● ఇంటిగ్రేటెడ్ బిజినెస్ ప్లానింగ్

ప్రశ్నలు ఏ తీరులో ఉంటాయి?

C-TS4FI-1610 సర్టిఫికేషన్ పరీక్షలో ప్రశ్నలు బహుశైచ్ఛిక విధానంలో మూడు రకాలుగా ఉంటాయి.

రేపాల రవికుమార్

ఎ) ఒక సమాధాన ప్రశ్నలు
బి) రెండు సరైన సమాధానాల ప్రశ్నలు.
సి) బహుళ అంటే మూడు సరైన సమాధానాల ప్రశ్నలు.

ఇలా తయారవ్వాలి

SAP S/4 హానా సర్టిఫికేషన్ పరీక్ష మెటీరియల్‌పై పట్టు సాధించాలి. ప్రతి అంశం చివర్లో ఇచ్చిన అంచనా ప్రశ్నలను జాగ్రత్తగా నేర్చుకోవాలి.

- పరీక్ష తేదీకి 3 నెలల ముందు నుంచి రోజుకు కనీసం 2 గంటలు అధ్యయనానికి కేటాయించాలి.
- చిన్న ప్రశ్నలకు ముందుగా సమాధానం రాసిన తర్వాత పెద్దవాటి జోలికి వెళ్లాలి.
- పరీక్షలో రుణాత్మక మార్కులు లేవు కాబట్టి, అన్ని ప్రశ్నలకు సమాధానాలివ్వడం ఉత్తమం.
- జవాబులు గుర్తించలేని ప్రశ్నలను బుక్‌మార్క్ చేసుకుని చివర్లో పూర్తిచేయాలి.
- తికమక పెట్టే ప్రశ్నలను రెండు లేదా మూడుసార్లు చదివి సమాధానాన్ని ఎన్నుకోవాలి.
- చివరి 15- 20 నిమిషాలు పూర్తిగా సమీక్షకు కేటాయించాలి. ఆ సమయంలో కొత్త ప్రశ్నలవైపునకు వెళ్లకపోవడమే మంచిది.

చివరగా...

SAP S/4 హానా ఇప్పుడు మార్కెట్‌లో తాజా టెక్నాలజీ. ముందుగా నేర్చుకున్నవారికి కెరియర్ అవకాశాలు ఇతరులకంటే మెరుగ్గా ఉంటాయి. హానా ఫైనాన్షియల్ అకౌంటింగ్ సర్టిఫికేషన్‌ను పూర్తిచేయడం వల్ల ఈ కొత్త టెక్నాలజీపై పట్టు సాధించవచ్చు. ఫార్చ్యూన్ 500 సంస్థల్లో ఇప్పుడు ఈ టెక్నాలజీని అమలు చేస్తున్నారు కాబట్టి, సర్టిఫికేషన్ పూర్తిచేసినవారికి మొదటి ప్రాధాన్యం లభిస్తుంది.

సర్టిఫికేషన్ ఎవరిస్తారు?

సర్టిఫికేషన్‌ను ఎస్ఏపీ అందిస్తుంది. పరీక్ష సెంటర్ వివరాలకు *training.sap.com* ను సందర్శించవచ్చు.

ఎక్కడ నేర్చుకోవచ్చు?

ఎ) **తరగతి గది శిక్షణ:** ఎస్ఏపీ ట్రైనింగ్ పార్ట్‌నర్ వద్ద నేర్చుకోవచ్చు.
బి) **ఎస్ఏపీ లెర్నింగ్ హబ్:** ఇది పూర్తిగా క్లౌడ్ బేస్డ్ లెర్నింగ్. సంవత్సర చందా (సబ్‌స్క్రిప్షన్) కట్టి నేరుగా నేర్చుకోవచ్చు.

సిలబస్, వెయిటేజీ

C-TS4FI-1610 పరీక్ష 80 మార్కులకు ఉంటుంది (80 ప్రశ్నలు). పరీక్ష సమయం 3 గంటలు. దీనిలో 52 మార్కులు అంటే 65 శాతం తెచ్చుకుంటే ఉత్తీర్ణత సాధించినట్టే. ప్రతి అంశం నుంచీ సుమారుగా ఎన్ని ప్రశ్నలు వస్తాయో చూద్దాం.

టాపిక్	సుమారు ప్రశ్నలు
● ఎస్ఏపీ హానా, ఎస్ఏపీ ఎస్/4 హానా	8
● జనరల్ లెడ్జర్ అకౌంటింగ్	16
● అకౌంట్స్ పేయబుల్, అకౌంట్స్ రిసీవబుల్	16
● అసెట్ అకౌంటింగ్	16
● ఫైనాన్షియల్ క్లోజింగ్	12
● ఎస్ఏపీ ఫైనాన్షియల్ క్రాస్ టాపిక్స్	12
మొత్తం	80

ఏ ఉద్యోగాలు?

ఎస్ఏపీ హానాను లక్ష కంపెనీల్లో వచ్చే కొద్ది సంవత్సరాల్లో అమలుచేసే అవకాశం ఉంది. మనదేశంలో పూర్తిగా అమలుచేస్తున్న సంస్థల సంఖ్య పెరుగుతోంది. వాటిలో ముఖ్యమైనవి: అశోక్ లేలాండ్ (వాణిజ్యపరమైన వాహనాల ఉత్పత్తి), డీసీఎం శ్రీరామ్ (గ్రామీణ వ్యవసాయాధారిత వ్యాపారం), ఉషా ఇంటర్నేషనల్ (వంటింటి ఉపకరణాలు), ఏషియన్ పెయింట్స్ (గృహోపకరణాలు, పెయింట్స్), ఎవాన్ సైకిల్స్ (సైకిళ్లు, వ్యాయామ సంబంధ పరికరాలు), కర్లాన్ (పరుపులు). అనుభవాన్ని బట్టి సర్టిఫికేషన్ పూర్తిచేసినవారు ఫైనాన్షియల్ కన్సల్టెంటుగా, ప్రాజెక్ట్ లీడర్‌గా చేరవచ్చు. ఫైనాన్స్ విభాగం పెద్దది అయినపుడు ప్రాజెక్ట్ మేనేజర్‌గా కూడా అవకాశం ఉంటుంది. ఫైనాన్స్ విభాగంలో సర్టిఫికేషన్ పూర్తిచేసినవారికి వివిధ స్థాయుల్లో ప్రాధాన్యం ఉంటుంది ఉదా: చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్, ఫైనాన్స్ డైరెక్టర్, ఫైనాన్స్ మేనేజర్, అకౌంటెంట్ మొదలైనవి. ఇదివరకే ఉద్యోగం చేస్తున్నవారికి ఈ సర్టిఫికేషన్ ఉపయోగమే.

TRT - PIE GK
SGT SA
ALL BOOKS SOCIAL
బుక్స్ & వర్క్‌బుక్స్ మార్కెట్‌లో లభ్యం
YES & YES PUBLICATIONS
99850 89822

శ్రీ అసూ పబ్లికేషన్స్
TS & APDSC బుక్స్
శ్రీంది బుక్స్ చదివితే మీరు టాప్ ర్యాంక్ కొట్టినట్లే!
★ SGT- PIE, GK & CA, Telugu, English, Try Method + 3 Content
★ SA- Social : PIE, GK & CA, SS-1, SS-2 + Method.
★ SA- Maths : PIE, GK & CA, Content + Method.
★ SA- Biology : PIE, GK & CA, Content + Method.
త్వరలో PET, Hindi, TPT.
94907 50137
99491 97212

మౌలికాంశాలు మరవొద్దు!

సివిల్ ఇంజినీరింగ్ పూర్తిచేసిన అభ్యర్థులకు మరో మంచి అవకాశం వచ్చింది. గ్రామీణ తాగునీటి సరఫరా, పారిశుద్ధ్య విభాగాల్లో 277 ఉద్యోగాల భర్తీకి టీఎస్‌పీఎస్సీ ఇటీవల ప్రకటన విడుదల చేసింది. సామాజిక హోదాతో పాటు ఆకర్షణీయమైన వేతనం లభించే ఈ ఉద్యోగాలకు పోటీ ఎక్కువ. విజేతగా నిలవాలంటే తగిన అధ్యయన వ్యూహాన్ని సిద్ధం చేసుకోవాలి.

వై.వి. గోపాలకృష్ణమూర్తి
ACE ఇంజినీరింగ్ అకాడమీ

అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ పోస్టుల రాతపరీక్ష తేదీని ఇంకా ప్రకటించలేదు. రెండు నెలల సమయంలో పరీక్ష జరిగే అవకాశముంది. వెంటనే చదవడం మొదలుపెట్టి సమయాన్ని గరిష్ఠంగా సద్వినియోగం చేసుకోవాలి. సిలబస్‌లో ఎటువంటి మార్పులూ లేవు. అందిన దరఖాస్తుల సంఖ్య ఆధారంగా ఆన్‌లైన్ లేదా ఆఫ్‌లైన్ పద్ధతిలో పరీక్ష నిర్వహిస్తారు.

పరీక్ష రెండు దశల్లో జరుగుతుంది. మొదటిది రాత పరీక్ష. రెండోది ఇంటర్వ్యూ. రాత పరీక్షల్లో రెండు పేపర్లు ఉంటాయి. పేపర్-1 జనరల్ స్టడీస్ అండ్ జనరల్ ఎబిలిటీ, పేపర్-2 సివిల్ ఇంజినీరింగ్ (డిగ్రీస్థాయి). రెండో పేపర్ ఆంగ్ల మాధ్యమంలో మాత్రమే ఉంటుంది.

గత పరీక్షలను పరిశీలిస్తే మౌలికాంశాలకు సంబంధించి వస్తున్న ప్రశ్నలు కొంత కఠినంగా ఉంటున్నాయి. పరీక్ష హాలులోకి కాల్‌క్యులేటర్ అనుమతి లేదు. కానీ, ఇంజినీరింగ్ సర్వీసెస్ మాదిరి న్యూమరికల్ ప్రశ్నలు అడిగే అవకాశం ఉంది. కాబట్టి 2, 3, 5, 10 వంటి సంఖ్యల స్క్వేర్ రూట్స్, ఇన్‌వర్స్ ఆఫ్ రూట్స్ గుర్తుంచుకోవడం అవసరం. టీఎస్‌పీఎస్సీ గతంలో నిర్వహించిన పరీక్షలకు సంబంధించిన ఇంజినీరింగ్ ప్రశ్నపత్రాల్లోని న్యూమరికల్ ప్రశ్నలను సాధన చేయడం ప్రయోజనకరం.

వెయిటేజీ ప్రకారమే!

ఇంజినీరింగ్ సబ్జెక్టుకు సంబంధించి సాలిడ్ మెకానిక్స్, బిల్డింగ్ మెటీరియల్స్, ఆర్‌సీసీ, జియో టెక్నికల్ ఇంజినీరింగ్, ఫ్లూయిడ్ మెకానిక్స్- హెచ్ఎం, ఇరిగేషన్ ఇంజినీరింగ్, ఎన్విరాన్‌మెంటల్ ఇంజినీరింగ్, హైవే ఇంజినీరింగ్‌ల్లో ఎక్కువ మార్కులకు ప్రశ్నలు వచ్చాయి. ఈ అధ్యాయాలకు ప్రాధాన్యమివ్వాలి. తక్కువ వెయిటేజీ ఉన్న అధ్యాయాల్లోని ప్రాథమికాంశాలను క్షుణ్ణంగా చదవడం ద్వారా మార్కులను పొందవచ్చు.

జనరల్ స్టడీస్‌పై పట్టు ఎలా?

2015 ఏఈఈ ప్రశ్నపత్రాన్ని పరిశీలిస్తే ప్రశ్నలు సరళంగా, నేరుగా వచ్చాయి. కానీ 2017లో లోతైన అవగాహన ఉన్నవారు మాత్రమే సమాధానం రాసేవిధంగా కఠినమైన, విశ్లేషణాత్మక ప్రశ్నలు వచ్చాయి. అందుకని సబ్జెక్టుపై లోతైన అవగాహన పెంపొందించుకోవాలి.

కరెంట్ అఫైర్స్, తెలంగాణ భౌగోళిక అంశాలు, తెలంగాణ చరిత్ర, సంస్కృతి, కళలు, సాహిత్యం, వాస్తుశైలి, సామాజిక అంశాలు, తెలంగాణ ఏర్పాటుకు దారితీసిన పరిస్థితులు, జనరల్ సైన్స్ నుంచి ఎక్కువగా ప్రశ్నలు వస్తున్నాయి. కాబట్టి అభ్యర్థులు తెలంగాణ ప్రాంతానికి సంబంధించిన అంశాలపై ఎక్కువ దృష్టిపెట్టాలి. కరెంట్ అఫైర్స్‌లో . హైదరాబాద్ మెట్రో, టి-హబ్, గ్లోబల్ ఆంత్రపెన్యూర్‌షిప్ వంటి విశేషాలపై ప్రశ్నలు రావచ్చు. తెలంగాణ ప్రాంతీయ అంశాలపై ఎక్కువ దృష్టి కేంద్రీకరించాలి.

తెలంగాణ నదీవ్యవస్థ, ప్రాజెక్టులు, కాలువలు, చెరువులు, పంటలు, ఖనిజ వనరులు, అడవులు, నేలలతీరు మొదలైన అంశాలపై అభ్యర్థికి లోతైన అవగాహన అవసరం. 1956 నుంచి 2014 వరకు తెలంగాణ ప్రాంతంలో జరిగిన పరిణామాలపై అవగాహన పెంచుకోవాలి. ఉద్యమ తొలిదశ ప్రారంభం నుంచి సంఘటనలు, ఉద్యమంలో కేసీఆర్, జేఏసీ పాత్ర తదితరాలపై దృష్టిసారించాలి. తెలుగు అకాడమీ పుస్తకాల ఆధారంగా అధ్యయనం మంచిది.

చరిత్రకు సంబంధించి ఐరోపావారు భారతదేశానికి వచ్చి స్థిరపడిన కాలం నుంచి 1947 వరకు జరిగిన ప్రధాన సంఘటనలపై దృష్టిపెట్టాలి.

రిఫరెన్స్ పుస్తకాలు

● ఇండియన్ జాగ్రఫీ - డాక్టర్ కుల్లర్ ● తెలంగాణ భౌగోళికాంశాలు - 6-10 తరగతుల పుస్తకాలు ● ఆధునిక భారతదేశ చరిత్ర - తెలుగు అకాడమీ, బిపిన్ చంద్ర ● ఇండియన్ ఎకానమీ- ప్రత్యోగిత దర్పణ్, ఇండియా సామాజిక సర్వే, ఇండియన్ ఇయర్ బుక్ ● తెలంగాణ ఆర్థికాంశాలు - తెలంగాణ సామాజిక సర్వే ● తెలంగాణ చరిత్ర తదితరాలు - తెలుగు అకాడమీ ● సైన్స్ అండ్ టెక్నాలజీ- స్పెక్ట్రమ్

సైన్స్ అండ్ టెక్నాలజీ నుంచి సుమారు 15-20 ప్రశ్నలు వస్తున్నాయి. ఇస్రో విజయాలు, సూపర్ ఫాస్ట్ కంప్యూటర్ల అభివృద్ధి మీద ప్రశ్నలు వస్తాయి. విటమిన్లు, మినరల్స్, వ్యాధులు తదితరాలపై పట్టు సాధించాలి.

పాలిటీ అధ్యయనం వర్తమాన పరిణామాల ఆధారంగా జరగాలి. రాష్ట్రపతి ఎన్నికలు, న్యాయవ్యవస్థలో పరిణామాలు, డిజిటల్ పరిపాలన, నీతి ఆయోగ్‌లపై దృష్టిపెడితే అధిక ప్రయోజనం. ఎకానమీలో పంచవర్ష ప్రణాళికలు, ప్రాథమిక, ద్వితీయ, తృతీయ రంగాల్లో ప్రస్తుత మార్పులు, బడ్జెట్ అంశాలు, పన్ను వ్యవస్థ- జీఎస్‌టీ, ఎగుమతులు, దిగుమతులు, బ్యాంకింగ్ వ్యవస్థపై ప్రశ్నలు వస్తున్నాయి.

పర్యావరణం, విపత్తు నిర్వహణలో గ్లోబల్ వార్మింగ్ కారణాలు, ప్రభావం, ఓజోన్ పొర నశించడం, కారణాలు, ప్రభావాలు, కాలుష్య కారకాలు, ఆమ్ల వర్షాల ప్రభావం మీద ప్రశ్నలుంటాయి. విపత్తు నిర్వహణలో కరవు, తుపానులు, భూకంపాలు, సునామీ, నిర్వహణ చట్టంపై ఎక్కువ ప్రశ్నలు వస్తాయి.

బేసిక్ ఇంగ్లిష్ ప్రశ్నలు పదోతరగతి స్థాయిలోనే ఉంటాయి కాబట్టి ఆందోళన అవసరం లేదు. రాతపరీక్షలో అర్హత పొందినవారిని నోటిఫికేషన్‌లోని నిబంధనల ఆధారంగా 1:2 నిష్పత్తిలో ఇంటర్వ్యూకు పిలుస్తారు. ఇది 50 మార్కులకు ఉంటుంది. దీనిలో అభ్యర్థి ఆలోచనా విధానాన్ని, శక్తిసామర్థ్యాలు, నీతినిజాయతీలను అంచనా వేస్తారు.

సింగిల్ సిట్టింగ్.. కుదిరేనా!

? డిగ్రీ చదివాను కానీ కొన్ని సబ్జెక్టులు మిగిలిపోయాయి. ఇప్పుడు బీకాం పరీక్షలను సింగిల్ సిట్టింగ్‌లో రాద్దామనుకుంటున్నాను. కుదురుతుందా? ఇలా చేస్తే ప్రభుత్వ ఉద్యోగాలకు నాకు అర్హత ఉంటుందా? - సునీల్‌కుమార్

జ: డిగ్రీలో మిగిలిన సబ్జెక్టులను పూర్తి చేయడానికి.. మీరు డిగ్రీ చదివిన కళాశాల లేదా అనుబంధ విశ్వవిద్యాలయాన్ని సంప్రదించి, పరీక్షలు రాయడానికి దరఖాస్తు చేసుకోండి. ఇలా రాసి మీ డిగ్రీని పూర్తి చేయవచ్చు. ఈ విధంగా పూర్తి చేస్తే ప్రభుత్వ ఉద్యోగానికి అర్హత లభించకపోవడం అంటూ ఉండదు. అలా కాకుండా మొత్తం బీకాం పరీక్షలను వేరే యూనివర్సిటీ ద్వారా వన్ సిట్టింగ్‌లో చేయాలనుకుంటేనే ఇబ్బందులు ఎదురవుతాయి. కాబట్టి, మీరు మిగిలిపోయిన మీ సబ్జెక్టులను చదివిన విద్యాలయం/ విశ్వవిద్యాలయం నుంచి రాసి, ఉత్తీర్ణులవ్వండి. తద్వారానే ప్రభుత్వ ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకునే అర్హత సాధిస్తారు.

ఎథికల్ హ్యాకర్ కావాలనివుంది...

? బీటెక్ (సీఎస్ఈ) తుది సంవత్సరం చదువుతున్నాను. ఎథికల్ హ్యాకింగ్ చదవాలనుంది. తెలుగు రాష్ట్రాల్లో అందించే ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల వివరాలను తెలియజేయండి. - వీక్షిత్

జ: హానికర హ్యాకర్లు చేయాలనుకునే దుశ్చర్యలను ముందుగానే పసిగట్టి దాన్ని సమర్థంగా తిప్పికొట్టడమే ఎథికల్ హ్యాకర్స్ చేసే పని. ఒకరకంగా కంప్యూటర్, సహకార వ్యవస్థల బలహీనతలు, దుర్బలాలను గుర్తించే చర్యలను న్యాయపరంగా సాగించడమే వీరి ధ్యేయం. మన తెలుగు రాష్ట్రాల్లో వివిధ కంప్యూటర్ కోచింగ్ సంస్థలు ఎథికల్ హ్యాకింగ్‌లో శిక్షణను అందిస్తున్నాయి. ఈసీ కౌన్సిల్ వారు సర్టిఫైడ్ ఎథికల్ హ్యాకింగ్ (సీఈహెచ్) సర్టిఫికేషన్ కోర్సును అందిస్తున్నారు. ఇది ఎథికల్ హ్యాకింగ్ కోర్సుల్లోనే ప్రముఖమైంది. ఈ పరీక్షలో 125 ఆబ్జెక్టివ్ ప్రశ్నలుంటాయి. పరీక్ష వ్యవధి- నాలుగు గంటలు. మరిన్ని వివరాలకు *www.eccouncil.org* ను సందర్శించవచ్చు.

● ప్రా.బి. రాజశేఖర్, కెరియర్ కౌన్సెలర్